## అంబేద్కర్ ఉత్సవ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం

ములుగు, ఏప్రిల్ 07(ప్రజాదర్బార్):ములుగు జిల్లాలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 14 న జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జన్ను రవి. వైస్ చైర్మన్. నెమలి నర్సయ్య, రొంటాల బిక్షపతి, ఓరుగంటి అనిల్, కమిటీ సభ్యులు, నద్దునూరి రమేష్, లాదేళ్ల అశోకు,గడ్డం భద్రయ్య,మరాఠి రవీందర్,మాదారపు రాజు, ఆలువాలా రాజకుమార్, కాడపాక శ్యామ్, కనకం దేవదాస్, మాట్లా సంపత్, గుగ్గిళ్ల సృజన్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

బుధవారం,ఏప్రిల్,08,2026 | పేజీలు : 8


# ఆన్లైన్ పద్ధతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలి: జిల్లా కలెక్టర్

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజాదర్బార్) నాగర్కర్నూల్ జిల్లాలోని ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా మాత్రమే మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పద్దతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలని, అందుకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల, వంగూరు మండలాల్లోని మొల్గర, పెదాపూర్, ఉల్పర గ్రామాల్లో కొనసాగుతున్న ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకం, తరలింపు విధానాలను పరిశీలించి, అక్కడి అధికారులతో పాటు ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇసుక రవాణా పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి ఇసుకను తరలిస్తున్నదీ స్పష్టంగా నమోదు కావాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, రాత్రి వేళలో తాను సీసీ కెమెరాల్లో రికార్డు పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్ అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తవ్వకాలు లేదా రవాణా చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. అధికారులే నియమాలు ఉల్లంఘించినా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక పంపిణీ జరిగితే పారదర్శకత పెరిగి, అక్రమాలు తగ్గుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ ల నుండి ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పద్దతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మన ఇసుక -- మన వాహనం పోర్టల్లో నమోదు చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్,




ప్రతి దశలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రాధాన్యతా క్రమంలో సకాలంలో పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నీటిపారుదల, రెవిన్యూ, సంబంధిత అధి కారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నూతనంగా నిర్మించబడుతున్న సాగునీటి ప్రాజెక్టులతో పాటు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల, డిండి, కల్వకుర్తి మహాత్మా గాంధీ ఎత్తిపోతల, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని, ఈ ప్రాజెక్టులు జిల్లాలో సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, భూ సేకరణ, నిర్మాణ పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే




వెంటనే పరిష్కార చర్యలు చేపట్టి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇంకా కావాల్సిన భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే, శ్రీశైలం బ్యాక్ వాటర్లో ప్రస్తుత నీటి నిల్వల పరిస్థితిపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. రాబోయే మూడు నెలలపాటు జిల్లాలో సాగు మరియు త్రాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు తెలియజేశారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ముందస్తు ప్రణాళికతో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## మహిళ మృతికి కారణమైన కారు డ్రైవర్ కు జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 7 ప్రజాదర్బార్: కొత్తగూడెం లీగల్ : మహిళ మృతికి కారణమైన కార్ డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం కు చెందిన నివాసి నాచబోయిన ప్రశాంతు జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో 22 ఏప్రిల్ 2016 న ఇచ్చిన తన ఫిర్యాదులో వారి ఇంట్లో వారి తల్లిదండ్రులు నాచబోయిన వెంకన్న , లలిత లు 21 ఏప్రిల్ 2016 రాత్రి నిద్రించుచుండగా మహీంద్రా కారు టీఎస్ 04 ఇజే 999 పాల్వంచకు చెందిన నందిగామ పవన్ కుమార్ తన కారును అతివేగంగా జాగ్రత్తగా ఇంట్లోకి డాష్ ఇవ్వగా తన తల్లి నాచబోయిన లలిత తీవ్ర గాయాలు ఎక్కడికక్కడే చనిపోయినదని. ఆ శీతకుముందు 100 గజాల దూరంలో మాచినపేట కు చెందిన లాకావత్ సాయికుమార్, బోడా అశోక్ కుమార్ లు మోటార్ సైకిల్ నెంబరు ఏపీ 24 ఏఎల్. 1262 ను కు డ్యాస్ ఇవ్వగా వారిద్దరికీ తీవ్ర గాయాలు అయినవ ని ఫిర్యాదులో పేర్కొనగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ కే. రామ దాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్. పి. శ్రీనివాస్ దర్యాప్తు అనంతరం కోర్టులో చేశారు.

# ఆత్మగౌరవ భవనానికి స్థలం కేటాయించండి మండల నాయి బ్రాహ్మణ సోదరులు



చంద్రుగొండ ఏప్రిల్ 07 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో మండల నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మగౌరవ భవనం నిర్మించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. మండల నాయి బ్రాహ్మణ సోదరులు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కి మండలంలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కులవృత్తిపై జీవనం సాగిస్తున్న షాపుల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించి వారికి ఉచితంగా అందించాలని మండలంలో అత్యధిక సంఖ్యలో ఉండటం వలన సభలో సమావేశాలు కొరకై భవన నిర్మాణం నిర్మించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తాయని హామీ ఇవ్వడం జరిగింది. నిరుపేద నాయి బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు కమిటీ సభ్యులు నాయి బ్రాహ్మణ సోదరులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ -ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉండండి-మరిపెడ ఎస్సై



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్07:- మరిపెడ పురపాలక కేంద్రంలోని మరిపెడ పోలీస్ శాఖ ప్రజలకు మరింత దగ్గర కావాలని ఉద్దేశంతో మరిపెడ పురపాలక ఆర్కె వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ కార్గిల్ సెంటర్ నుంచి రాజీవ్ గాంధీ స్టాచు వరకు ఘనంగా నిర్వహించారు. మరిపెడ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యం కోసం ఐక్యంగా ఎదగాలని ఏప్రిల్ 7న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి అండగా నిలవండి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా మరిపెడ ఎస్సై వీరభద్రరావు, కోటేశ్వరరావు, మంగళవారం మాట్లాడుతూ. ఆర్కె వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున వారికి అభినందనలు తెలుపుతూ,2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం కోసం ఏకమవుతాం రోజు వారీగా ఒక గంట సేపు వ్యాయామం చేద్దాం, ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యానికి మించింది ఏదీ లేదని వ్యాయామం చేయడం వలన మనకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మన పని మనము చేసుకోవడం వలన ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటుందని,ఆరోగ్య కార్యకర్తలు ఇంకా రోజువారీగా అధిక సంఖ్యలో పాల్గొనాలి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రజల ఆరోగ్యంపై విశ్వాసాన్ని పునర్దిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వాకర్స్ అసోసియేషన్స్ మరియు సన్రైస్ ట్రైకర్స్ క్రీడాకారుడు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లో పని చేసే హమాలీ కూలీల సమస్యలు పరిష్కరించాలి: సిఐటీయు



మహబూబాబాద్ ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్): వ్యవసాయ మార్కెట్లో పనిచేసే హామాలి కూలీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్లో పని చేసే హమాలీ కూలీల సమస్య లు పరిష్కరించాలని మార్కెట్ సెక్రెటరీ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడం మూలంగా పతి షెడ్డులో కూలీలకి హమాలీలకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మార్కెట్లో ఈ నామ్ పేరిటచిట్టి లు బాగా లేటుగా కావడం మూలంగా బస్తాలు కాంటాలు నింపడం బాగా లేట్ అవుతున్నాయి కాబట్టి హమాలీలు కూలీలు బాగా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మార్కెట్ చైర్మన్ సెక్రటరీ మార్కెట్ వ్యాపార వర్గాలతో మాట్లాడి సాయంత్రం మూడు గంటల్లోపు హమాలీ కు చిట్టి లు ఇచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న హేమ రవి బాలు కాంతి హరి బుచ్చి లక్ష్మణ్ కిరణ్ శ్రీను సారయ్య నవీన్ మోహన్ రంగన్న మల్లయ్య కృష్ణ వెంకటేష్ వెంకన్న రాజు తదిరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను వేధిస్తున్న పాత నేరస్థుడి అరెస్ట్...రిమాండ్ కు తరలింపు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్) :ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధిస్తూ, సాక్షులను బెదిరింపులకు గురిచేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన సిద్దిపేటలో చోటు చేసుకుంది. మంగళవారం సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ వివరాల ప్రకారం సిద్దిపేట హనుమాన్ నగర్‌కు చెందిన బర్మా వెంకటేష్ గతంలో ఒక మైనర్ బాలికతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో ఆమెను వేధించడంతో, అప్పట్లో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదై వెంకటేష్ జైలుకు కూడా వెళ్ళొచ్చాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా నిందితుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. సదరు బాలిక ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె స్నేహితులకు పంపడం ప్రారంభించాడు. అంతేకాకుండా, గతంలో తనపై నమోదైన కేసులోని సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం నిందితున్ని అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా మహిళలను, ముఖ్యంగా మైనర్లను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు.




# తెలంగాణ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



మహాదేవపూర్, ప్రజాదర్బార్ , ఏప్రిల్ 07 తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులు గోసి గొంగడి వేసి కాలికి గజ్జ కట్టి ఊరు ఊరు పోయి పోరు పాటలు పాడినా అసలైన ఉద్యమ కళాకారుకు న్యాయం జరగలేదు అని కళాకారుడు రాజ్ సడవల్ ఒక ప్రకటనలో తెలిపారు ఆనాడు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తెలంగాణ రాష్ట్రంలో 550 మందికె తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇచ్చి ఇంకా నిజాయిమైన కళాకారులకు అన్యాయం చేసారు అని గత ప్రభుత్వం పైనా మశీడ్డి పడ్డారు యావత్ తెలంగాణ రాష్టం లో ఇంకా ఎంతో మంది నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులు కేవలం కలనే నమ్ముకుని బతుకుతున్నారు అని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మన ప్రభుత్వం అధికారం లోకి రాగానే కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చినారో అదే ప్రకారంగా ప్రభుత్వము ఆలోచన చేసి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి ఉద్యమ నిరుద్యోగ కళాకారులని వారి కుటుంబాలని రోడ్డున పడకుండా ఆదుకోవాలని అదే పార్టీకి చెందిన రాజ్ సడవల్ నిరుద్యోగ కళాకారుల తరుపున ప్రభుత్వాన్ని కోరారు

# కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి



మద్దూర్, మండల్ ఏప్రిల్ 7 ప్రజా దర్బార్ మద్దూరు, మద్దూరు, మండలానికి చెందిన, 69 మంది కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు, మంగళవారం, తహసిల్దార్, కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి కాడ అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు మొత్తం రూ 6,908,004 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా అనేక మంది ఆడపడుచుల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, తెలిపారు, పెళ్లయిన ఆడపడుచులు ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆలస్యం చేయకుండా చెక్కులను పంపిణీ చేస్తామన్నారు అలాగే,ముఖ్యమంత్రి సహానిధి చెక్కులు కూడా లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎనముల తిరుపతిరెడ్డి, కొడంగల్ ప్రత్యేక అధికారి, వెంకట్ రెడ్డి కోస్గి మార్కెట్ చైర్మన్, ముద్ది బీములు, మున్సిపల్ చైర్ పర్సన్, ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్, వైస్ చైర్మన్ ఓదురోల్ల భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డి, కౌన్సిలర్ లో, కల్లపు దినేష్, మున్కంపల్లి నరసింహ, ఎండి మౌలానా, సంగీత శివకుమార్, జాజరావపల్లి గోపాల్, మండల అధ్యక్షులు, గుళ్ళ నరసింహ, నాయకులు, రఘుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, జంగం బాబు, ఎండి యాసీన్, పల్లె గడ్డ వెంకట్, చం దు, బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు,

# వినాయక నగర్ 51 తర్ప నూతన కార్యకవర్గం ఎన్నిక



నిజామాబాద్ ఏప్రిల్ 07: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని వినాయక్ నగర్ లో గల 51 తర్ప నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా మచ్చా రవీందర్, కార్యదర్శిగా గుండా ప్రవీణ్, కోశాధికారిగా శివప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బింగి మోహన్, ఇరుకుల చంద్రశేఖర్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన జెర్కోని రాజు




ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 07: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు ఆధ్వర్యంలో మంగళవారం దేవేందర్ నగర్, ఇంద్రారెడ్డి నగర్ వద్ద గుడిసెలలో నివసిస్తున్న సుమారు 100 మందికి నిత్యావసర సరుకుల పంపిణి చేశారు. ఇబ్రహీం పట్నం కట్టమైసమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వినోభానగర్ లోని మాతపితరుల సేవ సదన్ లో కేక్ కట్ చేసి, వారితో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. వినోభానగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫాండేషన్ అందుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అన్నదానం ఏర్పాటు చేసి, అనంతరం పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండిగారి త్రిలోక్, కొంద్రు ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, నాయకులు నూకల అశోక్, దయాచారి, కరుణాకర్, ముత్యాల వినోద్, బొర్ర రమేష్ , కొంద్రు మహేష్, యాచారం సురేష్, చేనమోని శివ, ఉదయ్, జలేందర్ నాయక్ , మల్లేష్, రవి, సతీష్, యుగేందర్, నాని రెడ్డి, సన్నీ, అజయ్, మహేష్, లడ్డూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం..!

హుస్నాబాద్ ఏప్రిల్ 7 (ప్రజాదర్బార్)హుస్నాబాద్ పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్మన్ దండి లక్ష్మీ ఆధ్వర్యంలో 14 వ వార్డ్ లో చెత్త విభజన, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ బ్యాన్ అనే అంశాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రకారం చెత్తను 4 రకాలుగా తడి,పొడి, సానిటరీ, హానికరమైన చెత్తగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, డ్రైనేజీ లలో చెత్తను వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, ప్లాస్టిక్ కి బదులుగా మెప్మా ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని, వార్డు ప్రజలకు తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసుకునే విధానాన్ని వివరించడం జరిగింది. అనంతరం డ్రైనేజీల వెంబడి స్ప్రే మరియు బ్లీచింగ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణాధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,వార్డ్ ఆఫీసర్ శేఖర్,శ్రీకాంత్,వార్డ్ ఆర్ పి అరుణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే సిపిఐ పార్టీకి చేయూత నివ్వండి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం శివశంకర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ,లో ఇంటింటికి సిపిఐ,ప్రజల వద్దకు సిపిఐ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారడు శివశంకర్ అన్నారు, అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న సిపిఐ పార్టీ నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని, రైతులు కార్మికులు మహిళలు విద్యార్థులు యువజనలు తదితర ప్రజాసంఘాల నిర్మించి వ్యక్తి చాకిరి నిర్మూలనకు కార్మికులు కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి సిపిఐ పార్టీ పోరాటాలను కొనసాగించిందని ఆయన అన్నారు, గల్లి నుంచి ఢిల్లీ వరకు జరిగే ఇంటింటికి సిపిఐ ప్రజల వద్ద సిపిఐ ప్రోగ్రాంను విజయవంతం చేసి ప్రజలు మద్దతు కూడగట్టుతామని ముందు తరాల భవిష్యత్తు కోసం పార్టీని పటిష్టంగా చేసుకోవడమే ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు,



# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 07:పట్టణం లోని వినాయక్ చౌక్ బాలక్ మందిర్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించిన ఆయన, కేంద్రంలోని వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ తహసిల్దార్ శ్రీని వాస్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు ఉదయ్ రావు, ప్రేమ్ నివాస్, చీఫ్ సూపరింటెండెంట్ సారా ఖాతూన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాజ్వేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

చేవెళ్ల, ఏప్రిల్ 07(ప్రజాదర్బార్ ): చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభను జూనియర్ విద్యార్థులు ఉత్సాహభరి తంగా, ఆత్మీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్నేహబంధాలు, జ్ఞాపకాల మేళవింపుగా సాగింది. సభ కు ముఖ్య అతిథిగా సమతా వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులకు ప్రోత్సాహకర సందేశం అందించారు. వారితో పాటు వార్డ్ కౌన్సిలర్లు శ్రీనివాస్, అనంతరెడ్డి, నాయక్, మణిషా రెడ్డి పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. డా. ఎం. ఏ. మాలిక్, శ్రీమతి ఎ. కవితతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శ నలు, విద్యార్థుల ప్రసంగాలు సభను ఆకట్టుకున్నాయి. జూని యర్లు సీనియర్లకు శుభాకాంక్షలు తెలియజేయగా, సీనియర్లు కళాశాల అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగంగా స్పందించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు క్రమశిక్షణ, సమయపాలనతో చదువులో రాణించాలని సూచించారు. ముఖ్య అతిథి ముందస్తు ప్రణాళికతో పరీక్షలకు సిద్ధమవ్వాలని, ఒత్తిడి లేకుండా రాయాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తా మని హామీ ఇచ్చారు. ఈ వీడ్కోలు సభ సీనియర్ విద్యార్థులకు కొత్త దిశగా ముందుకు సాగేలా ప్రేరణనిచ్చింది.




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,7,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ని పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) దజేశారు. సూరారం కాలనీ వాసులు, ఎస్. అన్నపూర్ణ కి రూ .45,000/-రుమూర్తి నగర్ సులు, మహమ్మద్ అజరుద్దీన్ కి రూ 50,000/-లాల్ బహదూర్ నగర్ వాసులు ,గెహ్లావుట్ ఘనశ్యామ్ కి రూ. 60,000/-సుభాష్ నగర్ వాసులు, కర్రోలు భారతి కి రూ. 60,000/-వెంకటేశ్వర కాలనీ వాసులు, బొంతి కుమారి కి రూ 60,000/-క్రిషి కాలనీ వాసులు, ముక్కర్ల హరీష్ కి రూ 37,500/షాపూర్ నగర్ వాసులు, గార్డన్ జ్యోతి కి రూ 60,000/-ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం: ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, ఏప్రిల్ 07(ప్రజాదర్బార్ ): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యంత విలువైన సంపద అని అన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడిలో గొప్ప సత్యం దాగి ఉందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడం సమానంగా అవసరమని సూచించారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సంతులిత ఆహారం తీసుకోవడం, సరైన నిద్రపోవడం, సానుకూల ఆలోచనలు కలిగి ఉండడం అవసరమని ప్రజలకు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించేందుకు ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందేశం "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకుని కుటుంబం, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 7: రైతుల పంటలకు సరైన ధర కల్పిస్తూ వారికి ఆర్థిక భరోసా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా జైనూర్లో శనగ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గోదాంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్,నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన శనగ పంటను నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం తరపున క్వింటాలుకు రూ. 5,875 మద్దతు ధర అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యవర్తులను నివారించి రైతులకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల్,ఉప సర్పంచ్ డోంగ్రే ప్రకాశ్, సహకార సంఘం మాజీ చైర్మన్ కొడప హన్ను పటేల్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి,డిసిఓ మోహన్,ఎంపిడివో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ఆడ బిర్సావ్,ఆర్ఐ మోహన్, సహకార బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్, సిఈవో జనార్దన్, వివిధ పంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



# నూతన తహసిల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



పినపాక, ఏప్రిల్ 07, ప్రజాదర్బార్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ శ్రీనివాస రెడ్డికి కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. పినపాక మండలంలో సమస్యలపై, పలు అభివృద్ధి కార్యక్రమాలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి సమస్యలపై విన్నవించారు. పినపాక మండల వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా పినపాక ఏజెన్సీ ప్రాంతం కావడం తో అభివృద్ధి ఫలాలకు దూరంగా ప్రజలు ఉంటున్నారని అన్నారు. వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, స్వాతంత్ర రెడ్డి, ఉప్పాక ఉపసర్పంచ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

# ముధోల్ ఎమ్మెల్యేను సన్మానించిన బాసర ఆలయ పూజారులు, గ్రామస్తులు

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్07(ప్రజా దర్బార్): బాసర ఆలయ అభివృద్ధికి 225 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం లో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కృషి అమోఘమని, అయన సేవలు నియోజకవర్గం లో చిరస్థాయి గా నిలిచిపోతాయని ఆలయ పూజారులు, గ్రామస్తులు అన్నారు. మంగళవారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించిన సందర్భంగా వారు మాట్లాడారు. నిన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రావడం 225 కోట్ల నిధులతో భూమి పూజ చేయడం ఏంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. తన మనవడికి ఇక్కడే అక్షరాభ్యాసం చేయించి, పెద్ద మొత్తం లో ఒకే సారి నిధులు మంజూరు చేయడం హర్షనీయమ న్నారు... శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పలు మార్లు బాసర సమస్య పై మాట్లాడటం జరిగిందన్నారు.. కార్యక్రమం లో గ్రామస్తులు ఆలయ పూజారులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) ఏప్రిల్ 7, 2026: జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉద యం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి లలిత, పరీక్షల సహాయ కమిషనర్ జనార్ధన్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరగనున్న ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరయ్యే 643 మంది విద్యార్థుల కొరకు 3 పరీక్ష కేంద్రాలు, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే 360 మంది విద్యార్థుల కొరకు 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్ టి సి అధికారులు బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బంది, మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్



థియరీ, ప్రాక్టికల్ నిర్వహణ కొరకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్ధే - దేశాభివృద్ధి: జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) ఏప్రిల్ 7, 2026:మహిళల సంక్షేమం, అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా మహిళా- శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ జన్మోత్సవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి , సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లలను కాపాడుకుందాం, చదివించుకుందాం, ఎదగనిద్దాం నినాదంతో ఆడపిల్లల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. లింగ వివక్ష లేకుండా పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాలలో ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అనేక పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించి వ్యాపార





రంగాలలో రాణించేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆడపిల్ల పుడితే సంతోషంగా వేడుక జరుపుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యం దృష్ట్యా స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధితో కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం బేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కావలసిన 12 రకాల వస్తువులతో కూడిన 10 బేబీ కిట్లను అందజేశారు. అంగన్వాడి టీచర్లకు విధుల నిమిత్తం 871 4జి మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, ఎ సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్లతో వరి పొలాలు కోసేటప్పుడు కరెంటు లైన్లు అడ్డుగా ఉంటే విద్యుత్ అధికారులకు తెలియజేయాలి: నాగారం ఏఈఈ ఎన్. మహేంద్ర కుమార్

నాగారం ప్రజాదర్బార్:( ఏప్రిల్ 7)హార్వెస్టర్లతో వరి పొలాలు కోసేటప్పుడు కరెంటు లైన్లు అడ్డుగా ఉంటే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని నాగారం ఏఈఈ ఎన్. మహేంద్ర కుమార్ అన్నారు.తెలం గాణలో రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన ప్రజా బాట ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో పలు వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ శాఖ సిబ్బందితో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వంగిపోయిన స్తంభాలను సరి చేశారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించేందుకు, రైతులకు సేవలను వేగవంతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని అన్నారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగారం లైన్ ఇన్స్పెక్టర్లు ఎస్ వెంకటేశ్వర్లు, పి రమేష్, లైన్మెన్లు వీరభద్రం, ఆనందరావు, సాగర్, సత్తిరెడ్డి, అంజయ్య, కాంట్రాక్టు సిబ్బంది సునీల్ అశోక్ సంజయ్ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి మండల పూజ లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ విప్



వెల్దండ: ఏప్రిల్ 7( ప్రజాదర్బార్) అచ్చంపేట నియోజకవ ర్గం రంగాపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయ మండ ల పూజ మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, రాజ య్య, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధా న అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, రాజిరెడ్డి లు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# మల్లాపూర్ లో స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్

నాచారం, ఏప్రిల్ 7(ప్రజాదర్బార్) ఉప్పల్ నియోజ వర్గం పరిధిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మం జూరైన నేపథ్యంలో, ఆసుపత్రికి అనుకూలమైన స్థలాల పరిశీలనలో భాగంగా మంగళవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సర్వే నంబర్ 84లో ఉన్న ఖాళీగా ఉన్న స్థలాన్ని ఉప్పల్ మండల తహసిల్దార్ ఫూల్ సింగ్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. ఈ స్థలం ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలంగా ఉందని, ఆసుపత్రి అవసరాలకు సరిపోతుందని తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం వేణుగోపాల్ , మేనేజర్ రోహిత్ రెవిన్యూ అధికారులు, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ఫైళ్ల ప్రవీణ్, అల్లాడి కృష్ణ యాదవ్, పద్మరెడ్డి, ఉస్మాన్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## పరిగి పర్యటనలో బీఆర్ఎస్ నేతల నిర్బంధం.. అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత

# పోలీసుల అదుపులో నేతలు.. విడుదలతో సాధారణ స్థితి



చేవెళ్ల, ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్): కాంగ్రెస్ పాలన రాక్షస పాలనగా మారిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పరిగి పర్యటనలో భాగంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని అప్పా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావును పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. పరిగి పర్యటనకు వెళ్తుండగా అప్పా జంక్షన్ వద్ద ఆయనను అడ్డుకున్నారు. ఈ ఘటనతో శంషాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హరీశ్ రావుతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగడంతో పోలీసులు, పార్టీ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తరువాత పోలీసులు హరీశ్ రావు సహా ఇతర నేతలను విడుదల చేయడంతో పరిస్థితి సాధారణమైంది. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత పాలనను రాక్షస పాలనగా అభివర్ణిస్తూ, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం విజయవంతం కాదని పేర్కొన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్తుండగా అడ్డుకోవడం తగదని అభిప్రాయపడ్డారు. పరిగి ప్రాంతంలోని భూముల అంశంపై స్పందిస్తూ, సాగు చేస్తున్న భూములను స్వాధీనం చేసుకోవడం సరైంది కాదని ఆయన అన్నారు. పరిశ్రమలను సాగుకు అనుకూలం కాని భూముల్లోనే ఏర్పాటు చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాళాపూర్, రాపోల్ గ్రామాల్లో పారిశ్రామిక పార్క్ కోసం 1,197 ఎకరాల భూమి సేకరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో స్థానిక రైతులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ ఆందోళనలకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న సమయంలోనే హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. నేతల విడుదలతో ఉద్రిక్తత తగ్గినప్పటికీ, భూముల అంశంపై పరిస్థితులు ఇంకా సున్నితంగానే కొనసాగుతున్నాయి.

# ఆరోగ్యమే మహాభాగ్యం – ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి: కొత్వాల

పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం హెల్త్ రన్ లో పాల్గొన్న కొత్వాల సుఖమయ జీవనం కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యశోదా హాస్పిటల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ల సహకారంతో నెక్సస్ – 26 హెల్త్ రన్ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి నుండి ప్రకాశం స్టేడియం వరకు జరిగిన హెల్త్ రన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి లతో పాటు లికొత్వాల,సి పి ఐ కార్యదర్శి సాబీర్ పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నిత్యం వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. వైద్యులు దేవులతో సమానమని, కరోనా వంటి విపత్కర స్థితులలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వేలాది మంది ప్రాణాలు కాపాడారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాసరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, వైద్యులు, పోలీస్ శాఖా, యశోదా హాస్పిటల్స్ వైద్యులు, ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో




మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని

# ఉప్పర్ పల్లిలో ఎల్లమ్మ ఉత్సవాల్లో సర్పంచ్ ప్రత్యేక పూజలు

దౌల్తాబాద్ ఏప్రిల్ 7(ప్రజాదర్బార్) దౌల్తాబాద్ మండలం ఉప్పర్ పల్లి గ్రామంలో వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ ఉత్సవాల్లో దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లమ్మ అమ్మవారి దయతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. అలాగే అమ్మవారి అపార కృపతో ప్రజలందరూ ఐశ్వర్యం, ఆరోగ్యం, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి సర్పంచ్ కరింగుల జాంగిరవ్వ మల్లేశం, మాజీ సర్పంచ్ చిత్తారి గౌడ్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 07(ప్రజాదర్బార్): జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీ చేశారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్.ను క్షుణ్ణంగా పరిశీలించారు.గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును, అగ్నిమాపక పరికరాలను, ఫైర్ ఎక్స్‌టింగిషర్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తు, భద్రతా రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, భద్రతలో అలసత్వం వహించవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

మునుగోడు ఫిబ్రవరి 7 (ప్రజా దర్బార్) పులిపలుపుల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. రైతులు తాలు, చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రానికి ఎండబెట్టుకొని ఇసుకరావాలి, ఇబ్బంది లేకుండా వెంటవెంటనే లోడింగ్ అవుతుంది. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి2389 రూపాయలు బి గ్రేడ్ వరి ధాన్యానికి2369 రూపాయలు ప్రభుత్వం ప్రకటించడమైనది. ప్రభుత్వము నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి , మానిటరింగ్ ఆఫీసర్ రమేష్, ఉప సర్పంచ్ పందుల అంజయ్య , వార్డ్ మెంబర్లు, గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ, పిఏసిఎస్ సీఈవో సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్07 (ప్రజా దర్బార్):నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 7న అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో మంగళవారం అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఆర్, మానసిక ఆరోగ్యం, పోషకాహారం ఉ ఆరోగ్యకర జీవనశైలి పై అవగాహన కల్పించబడింది. ముఖ్య అతిథులుగా డా. మహేష్ (హృదయ నిపుణుడు), డా. ఎం. రామకృష్ణ గౌడ్, డా. నాగేష్ పాల్గొని విలువైన ప్రసంగాలు చేశారు. డా. మహేష్ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సీపీఆర్ విధానాల ప్రాముఖ్యతను వివరించారు. డా. ఎం. రామకృష్ణ గౌడ్ విద్యార్థులలో మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణపై అవగాహన కల్పించారు. డా. నాగేష్ సమతుల్య ఆహారం, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ఆరోగ్యకర అలవాట్లు ఎలా అలవరచుకోవాలి వంటి విషయాల్లో ప్రాయోగిక జ్ఞానం పొందారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ గారి మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఐక్యూఏసీ




సమన్వయకర్త డా. రవి కుమార్, సీనియర్ అధ్యాపకులు డా. భీమరావు, డా. పవన్ పాండే, డా. ఎం. శంకర్, ఆర్. రాజు, డా. ఓంప్రకాశ్ పాల్గొన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డా. కె. సంతోష్ కుమార్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, అధ్యాపకులు మరియు విద్యార్థులందరికీ జువాలజీ విభాగం కృతజ్ఞతలు తెలియజేసింది.

## కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువు తక్కువ - వసూళ్లు ఎక్కువ! పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారితో విద్యార్థులకు పాఠాలు,




అయిజ ఏప్రిల్ 07( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చేశాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విద్యను అందించడం పక్కన పెట్టి, కేవలం ఫీజుల వసూళ్లపైనే యాజమాన్యాలు దృష్టి పెడుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల కంటే మెరుగైన విద్య అందుతుందనే ఆశతో పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్పిస్తే, అక్కడ కనీసం డిగ్రీ కూడా పూర్తి చేయని వారితో బోధన చేయిస్తున్నారని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారితో పాఠాలు చెప్పించడం వల్ల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని వారు ఆందోళన చెందుతున్నారు. భారీగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, కనీసం అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పోషకాహార లోప రహిత జిల్లాగా భద్రాద్రిని తీర్చిదిద్దుదాం:జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం , ఏప్రిల్ 07 /ప్రజా దర్బార్/ప్రజారోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా చిన్నారుల్లో పెరుగుతున్న పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారికి తక్షణమే నాణ్యమైన చికిత్స మరియు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యంపై చైతన్యం కల్పించేందుకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బందికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవార్డు గ్రహీతలు ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను మరియు అవార్డులను అందజేశారు. అదేవిధంగా, ఉన్నత విద్య కోసం వెళ్తున్న వైద్యాధికారులను జిల్లా యంత్రాంగం తరఫున ఘనంగా సన్మానించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రసాద్‌తో పాటు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్ పాల్గొన్నారు. వీరితో పాటు సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విలీన గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్): గ్రామీణ ఉపాధి హామీ పనులను మహబూబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామాలలో ఉపాధి పనులు కల్పించి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రజాల్పేట లో జరిగిన వ్యవసాయ కూలీల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ మౌబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ చిన్నతర పరిశ్రమలు లేకపోవడం వల్ల విలీన గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు లేక హైదరాబాదు విజయవాడ సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారని రెక్కల కష్టం మీద ఆధారపడిన కూలీలకు ఉపాధి పనులు కల్పించే ఆదుకోవాలని కోరారు.

## కిష్టంపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



కొమురవెల్లి ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్) :మండలంలోని కిష్టంపేట గ్రామంలో (ఏంజిఎన్ఆర్జిఎస్) ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం గౌడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భవాని, కొయ్యడ బాబు, పద్మ, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి,పంజాల నర్సింలు, పొన్నం చంద్రయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలి

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

మునిపల్లి,ఎప్రిల్07, ప్రజాదర్బా ర్ జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో మునిపల్లి టోల్ ప్లాజా వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారులపై చోటుచేసుకుం టున్న ప్రమాదాలపై సమగ్రంగా చర్చించారు. ప్రమాదాలకు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), స్పీడ్ లిమిట్ సూచనలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలు ఉన్నట్లయితే మరమత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబం ధనలు



పాటించాలని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై జాగ్రత్తలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్ శివ ప్రకాష్, ఇండిపెండెంట్ ఇంజనీర్ సంజోగ్ డోంగ్రే, దక్కని టోల్వేస్ ప్రైవేట్ లిమిటెట్ ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ్ దూబే, ఐఐటి రోడ్డు ఇంజనీరింగ్ ఎక్సపర్ట్ దిగ్విజయ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, ఇన్స్పెక్టవర్స్ వెంకటేశ్, రామకృష్ణరెడ్డి, శివలింగం, సుమన్ కుమార్, ఎస్పీ లు రాజేష్ నాయక్, వినయ్, కాశినాథ్, రాజేందర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, : రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీనాయకులువిఫలమయ్యారనే విమర్శ లు వినిపిస్తున్నాయి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకు ండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నా రు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,3 57, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ,

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి,

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

ఉప్పునుంతల( ప్రజా దర్బార్ ) ఏప్రిల్ 7 మంగళవారం నాడు మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడేలా పలు కీలక సూచనలు చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఓపీ విభాగాలు, రోగుల రికార్డు నిర్వహణ, ప్రయోగశాల (ల్యాబ్), మెడికల్ ఫార్మసీ తదితర విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి విభాగంలో సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను దగ్గరగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వైద్య సేవలపై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. కొంతమంది రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వైద్యులు సమయానికి హాజరు కావడం, రోగులకు సమగ్రంగా సేవలు అందించడం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఔషధాల లభ్యతపై, అవసరమైన అన్ని మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరతలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, హాజరు రిజిస్టర్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని, సిబ్బంది హాజరు పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాల్లో శుభ్రత, పారిశుద్ధ్యం విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా, సహానుభూతితో వ్యవహరించాలని, ఆసుపత్రిలో సానుకూల వాతావరణం ఉండేలా చూడాలని, రోగులకు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కూడా తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు అదేవిధంగా, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు



నాణ్యమైన, సమయానుకూల వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.. జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్ స్వప్న వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జూకు కంగారూలు, జీబ్రాలు


హైదరాబాద్, : నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను సందర్శించే పిల్లలు, కుటుంబాలు, వన్యప్రాణి ప్రేమికులు త్వరలో మొదటిసారిగా కంగారూలను చూడబోతున్నారు. జంతు మార్పిడి కార్యక్రమంలో భాగంగా ఈ ఆస్ట్రేలియా జాతి జంతువులను తీసుకురావడానికి హైదరాబాద్ జూ సిద్ధమవుతోంది.గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రిలయన్స్ ఫౌండేషన్ నడుపుతున్న అంతర్జాతీయ వన్యప్రాణుల రక్షణ, పరిరక్షణ కేంద్రమైన వంతారా నుండి ఒక జత కంగారూలను తీసుకురానున్నారు. వాటి కోసం ఎన్‌క్లోజర్లు, రాత్రిపూట నివాస గృహాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు జూ అధికారులు తెలిపారు. వంతారా డైరెక్టర్ బ్రిజ్ కిషోర్ గుప్తా నేతృత్వంలోని ఒక బృందం ఇటీవల హైదరాబాద్ జూలోని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసింది.'జూలో కంగారూలు ఉండటం ఇది మొదటిసారి. మేం త్వరలో వంతారా నుండి ఒక మగ, ఒక ఆడ కంగారూను తీసుకుంటాం. అవి వచ్చిన తర్వాత, వాటిని ప్రదర్శనకు ఉంచే ముందు కొన్ని రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచుతాం.' అని నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు.ఇప్పుడు వంతారా నుంచి వచ్చే కంగారూలకు బదులుగా హైదరాబాద్ జూ నుంచి ఏనుగులలోని ఒకదానిని వంతారాకు పంపనుంది. గతంలో 2020లో జపాన్‌లోని యోకోహామా జూలాజికల్ గార్డెన్స్ నుండి నాలుగు కంగారూలను తీసుకురావాలని హైదరాబాద్ జూ ప్రణాళిక వేసింది. కానీ కొవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన అంతరాయాల వల్ల ఆ ఒప్పందాన్ని నిలిపివేశారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం జూలో ఒంటరిగా ఉన్న సన్నీ అనే మగ జిరాఫీకి త్వరలో ఒక ఆడ తోడు రానుంది. సీనియర్ అధికారులు ఇటీవల మైసూరు జూను సందర్శించి ఈ మార్పిడిని ఖరారు చేశారు. ఈ నెలాఖరులోగా జిరాఫీ వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జూలో 2,200 కంటే ఎక్కువ జంతువులు, పక్షులతో పాటు 199 జాతుల జీవులు ఉన్నాయి.త్వరలో జీబ్రాలు కూడా ఇక్కడ మరింత సందడిగా చేయనున్నాయి.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 7:. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు . క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి..



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళు చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ల టం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే నీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు.

# మున్నేరు పాలేరు లింక్ కెనాల్ చెందిన 98 జీవోను తక్షణమే రద్దు చేయాలి

## జల సాధన కమిటీ నాయకులను అరెస్టు చేయడం సరికాదు.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు జిన్నారపు మురళి తారక రామారావు.



గార్ల ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్): మున్నేరు పాలేరు లింకు కెనాల్ కు చెందిన 98 జీవోను తక్షణమే రద్దు చేయాలని, జలసాధన కమిటీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు జిన్నారపు మురళి తారక రామారావు డిమాండ్ చేశారు. మున్నేరు పాలేరు లింక్ కెనాల్ సర్వే కోసం గార్ల మండలంలో మంగళవారం మున్నేరు జలసాధన కమిటీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో అక్రమ నిర్బంధంలో ఉంచారని.. ఈ అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల అన్న పానీయాలు ముట్టకుండా నిరసన చేపట్టడంతో మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో నీరసించి ఆరోగ్యం క్షీణించడంతో గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న వారిని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా రాజకీయ పార్టీల నాయకులను అక్రమ అరెస్టులను చేయడానికి ప్రభుత్వం విరమించుకోవాలని.., 98 జీవోను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన రాజకీయ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# పక్కాగా ముఖ నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 7: ( ప్రజా దర్బార్) జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మెదక్ పట్టణం ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ రెండు రోజులు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ఫ్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆవైన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

## భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 07 ప్రజా దర్బార్ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ (ుఎవూ) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ రోజు అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ ఒ హెల్త్ శ్రీమతి సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో జఎజ పాల్వంచకు చెందిన డా. శైలేష్ కుమార్ ( -ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (



-అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా. క్రపా విజయ్ (ఙ్జూ-పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, సేవలలో ఎ. వెంకట రావు (98%), అలాగే ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మనుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి మానస , సీఎంఎస్ ఇంచార్జ ఫార్మాసిస్ట్ గ్రేడ్--× శ్రీమతి ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మనుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ,గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు. జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి

# మాజీ ఎమ్మెల్యే అజ్మీరాగోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

దండేపల్లి, ఏప్రిల్ 7(ప్రజా దర్బార్) : ఇటీవల మరణించిన ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి. రాజేశ్వర్, ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ లు లింగాపూర్ లోని ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ సతీమణి, సోదరుడు హరినాయక్ ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానవత్ గోవింద నాయక్,బీసీ సెల్ నాయకులు డాక్టర్ ఇస వేని మనోజ్ యాదవ్, స్వర్ణ ప్రాజెక్టు మాజీ అధ్యక్షుడు ఒలత్రి. నారాయణరెడ్డి, దేవరకొట మాజీ డైరెక్టర్ సంతోష్ కుమార్, సతీష్ వర్మ ఉన్నారు. ఫోటో రైటప్ : మాజీ ఎమ్మెల్యే సతీమణిని పరామర్శిస్తున్న మాజీ కేంద్ర మంత్రి.



# -శ్రీ తులసి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

## - ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 07(ప్రజాదర్బార్):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ తులసి హాస్పిటల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు 2కె రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. శ్రీ తులసి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ శుభ్రంగా ఉండడానికి నిత్యం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి స్పెషలిస్ట్ డాక్టర్లచే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్స్ అందించడం శుభ పరిణామం అని అన్నారు. అదేవిధంగా ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్టుగా సంపద కంటే ఆరోగ్యమే మిన్న అని ఈ రోజు మనకు గుర్తుచేస్తుందని అన్నారు. ప్రతీ రోజు మున్సిపల్ సిబ్బంది,వార్డు కౌన్సిలర్లు ప్రజలు క్రమంతప్పకుండ శారీరక వ్యాయామం చేస్తూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొని, తగినంత నిద్రపోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని సూచించారు. వేసవిలో ఎండ తీవ్రతకు అనుగుణంగా వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యానికి యోగ, రన్నింగ్ చాలా అవసరం అని ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యయమానికి కేటాయించి ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని సూచించారు. ఈ సందర్భంగా పోషక విలువలతో కూడిన ఆహారమైన గుడ్లు, అరటిపండ్లు, మజ్జిగ వంటి వాటిని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్



కమిషనర్ కె. రవీందర్ రెడ్డి చేతులమీదుగా పంపిణి చేశారు. అదేవిదంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ తులసి హాస్పిటల్ యాజమాన్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, హాలియా సీఐ సతీష్ రెడ్డి, హాలియా ఎస్సై సాయి ప్రశాంత్,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, హాలియా మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు బొంగురాల యేసురాజు, చెరుపల్లి ముత్యాలు, వార్డు కౌన్సిలర్ల సలహాదారులు నకరికంటి సైదులు,కడమంచి శ్రీను,చిట్టిపోలు కరుణాకర్, మజాహర్ మొహినుద్దీన్, పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్, శ్రీ తులసి హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,పట్టణ పురప్రముఖులు,పట్టణ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి..

## రెండు పూటలా ఇలా చేస్తే ఎంతో మేలు జరుగుతుంది..

యాలకులనిమనం ఎంతో పూర్వకాలంనుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్నిఆరోగ్యంగాఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..:** రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్ధకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలి:జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (ప్రజాదర్బార్): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సూచించారు. టీ ప్రైడ్, తెలంగాణ ఐపాస్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి పరిశ్రమల పెట్టుబడుల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐపాస్ చట్టం, టీ ప్రైడ్ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిజిఐపిఎఎస్ఎస్ చట్టం కింద వివిధ శాఖల నుండి అనుమతులు పొందేందుకు 30 యూనిట్లు 36.90 కోట్ల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. అందులో 64 అనుమతులు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 2025 నవంబర్ 1 నుండి 2026 ఏప్రిల్ 7 వరకు కాలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వాహనాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఎస్టీ వర్గానికి 42 యూనిట్లకు ?1,34,18,564 సబ్సిడీ, ఎస్సీ వర్గానికి 1 యూనిట్‌కు ?1,36,500 సబ్సిడీ మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మొత్తం 43 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీలకు కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ అన్ని వర్గాల యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అట్టి అవకాశాలను యువతీ యువకులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమే సూచించారు. అందుకోసం సంబంధిత విభాగాల సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్ రావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్, ఫ్యాక్టరీస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారి తారక్ సాయి, సిబ్బంది ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వరి ధాన్యం కొనుగోలు

## ఏ-గ్రేడ్ రకానికి రూ. 2389 -జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రజాదర్బార్ ) వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యాసంగి (రబీ) 2025–26 ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ వరి ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను నిర్దేశించడం జరిగిందని అదే విధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని టెంట్లు, త్రాగు నీరు సమకూర్చాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న రైతులకు టోకెన్ లు ఇచ్చి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, తూకం, తేమ, తూర్పార యంత్రాలు , గోనే సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని తరలించేందుకు ప్రత్యేక వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా ఫిర్యాదులు స్వీకరించే విధంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్డీఓ శ్రీనివాస్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డిసిఎస్ఓ నాగార్జున, డిఏఓ రాజా రత్నం, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, అదనపు డీఆర్డీఓ నర్సింలు, డిపిఎం కొమురయ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త పాల్గొన్నారు.

# ఆగని పైరసీ..!

హైదరాబాద్: ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నిం చారు. అది ఏమాత్రం చాలలేదని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు.రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీఅవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు.మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే.. థియేటర్‌కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్ అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే.మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. ఆఖీఓ టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు. అదే సమయంలో.. ఆడియో కూడా రికార్డ్ అయ్యేది. అలా రికార్డ్ అయిన సినిమాల్ని ఐబొమ్మ, బొప్పం వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశాడు.

# ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన



వెల్దుర్తి, ఏప్రిల్ 7:( ప్రజా దర్బార్)ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య విద్యార్థులకు అందుతుందని హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో వెల్దుర్తి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సర్పంచ్ తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి నవనీత మహేష్ లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామస్తులు యువకులు అంతా కలిసి సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. గ్రామంలో ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న మానసను ఎనిమిదో తరగతిలో చేర్పించారు.కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు విద్యావంతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలల్లో ఎస్‌కెజి చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మేడిపల్లి, ఏప్రిల్ 07 (ప్రజా దర్బార్): మేడిపల్లి ప్రాంతంలోని శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్,శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్.కె.జి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల విద్యా ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయిగా భావించే ఈ వేడుకకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం సాదర స్వాగతం పలికారు. పునాది స్థాయి విద్యను విజయవంతంగా పూర్తి చేసి ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు గుర్తింపుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేయడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన రంగురంగుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు తమలోని ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను చాటుతూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.విద్యార్థుల ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. చిన్నారుల జీవితంలో మధుర జ్ఞాపకాలను మిగిల్చిన ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం...



వెల్దుర్తి, ఏప్రిల్ 7:( ప్రజా దర్బార్)వెల్దుర్తిలోనిశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారంజరిగాయి. ఉదయాన్నే గణపతి పూజ పుణ్యావాచనము వృత్తిక హవనము వాస్తు పూజ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో కొలువైనశ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు ఆలయ ధర్మకర్త శ్రీ కొమిరిశెట్టి రమేష్ చందర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దత్తు మాట్లాడుతూ దేవతామూర్తులకు కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించడం ఒక శుభ పరిణామం అని ప్రస్తుత తరుణంలో ప్రపంచ మంతా యుద్ధాలతో భయపడుతూ కొన్ని దేశాలు లాక్ డౌన్ చేసుకునే పరిస్థితి వచ్చాయి కానీ భరత ఖండం ప్రపంచానికే ఒక విశ్వ గురువు లాంటిది దేశమని మనదేశంలో వేదాలు ఉపనిషత్తులు మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అనునిత్యం జరుగుతున్నాయి కాబట్టి అలాంటి అశాంతి మన దేశానికి రాదని ఆయన అన్నారు.

# మనీ ప్లాంట్‌ను ఇంట్లో ఈ దిక్కున అస్సలు పెట్టకండి.. ధనయోగం కలగాలంటే ఈ తప్పులు మాత్రం చేయొద్దు..

కొత్తూరు, ఎప్రిల్ 07 (ప్రజా దర్బార్): మనీ ప్లాంట్ ఇంటిలో సానుకూల శక్తిని, సంపదను పెంచుతుందని వాస్తు శాస్త్రం చెబుతుంది. ఆర్థిక లాభాలు, శ్రేయస్సు కోసం దీనిని ఆగ్నేయ దిశలో ఉంచడం శ్రేయస్కరం. ఈశాన్య దిశలో ఉంచితే ఆర్థిక నష్టాలు, అనారోగ్యాలు సంభవించవచ్చు. తీగలు నేలను తాకకుండా చూసుకోవాలి, ఎండిన ఆకులను ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొంటున్నారు వాస్తుశాస్త్ర నిపుణులు..మనీ ప్లాంట్‌ను చాలామంది ఇళ్లల్లో పెంచుకుంటారు.. ముఖ్యంగా ఈ మొక్క గాలిని శుద్ధి చేయడంతోపాటు.. ఆకర్షవంతంగా ఉంటుంది. అయితే.. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఇండోర్ మొక్కకు అపార ప్రాముఖ్యత కూడా ఉంది.. వాస్తు శాస్త్రం ప్రకారం.. మనీ ప్లాంట్ ను ఇంటిలో సరైన దిశలో ఉంచడం ద్వారా అదృష్టం, సంపద కలుగుతాయని భారతీయ సంస్కృతిలో బలంగా నమ్ముతారు. అనేకమంది ఇంట్లో మనీ ప్లాంట్ ఉంటే కలిసివస్తుందని భావిస్తారు. శాస్త్రీయంగా ఈ మొక్క చుట్టూ సానుకూల వాతావరణం ఉంటుందని, ఇది ఇంట్లో వారికి శక్తిని, అదృష్టాన్ని ఇస్తుందని కొందరు నమ్ముతారు. అయితే, మనీ ప్లాంట్ ను ఎక్కడపడితే అక్కడ ఉంచకూడదని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే దీనిని ఉంచడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయి.మనీ ప్లాంట్‌ను చాలామంది ఇళ్లల్లో పెంచుకుంటారు.. ముఖ్యంగా ఈ మొక్క గాలిని శుద్ధి చేయడంతోపాటు.. ఆకర్షవంతంగా ఉంటుంది. అయితే.. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఇండోర్ మొక్కకు అపార ప్రాముఖ్యత కూడా ఉంది.. వాస్తు శాస్త్రం ప్రకారం.. మనీ ప్లాంట్ ను ఇంటిలో సరైన దిశలో ఉంచడం ద్వారా అదృష్టం, సంపద కలుగుతాయని భారతీయ సంస్కృతిలో బలంగా నమ్ముతారు. అనేకమంది ఇంట్లో మనీ ప్లాంట్ ఉంటే కలిసివస్తుందని భావిస్తారు. శాస్త్రీయంగా ఈ మొక్క చుట్టూ సానుకూల వాతావరణం ఉంటుందని, ఇది ఇంట్లో వారికి శక్తిని, అదృష్టాన్ని ఇస్తుందని కొందరు నమ్ముతారు. అయితే, మనీ ప్లాంట్ ను ఎక్కడపడితే అక్కడ ఉంచకూడదని వాస్తు శాస్త్రం పేర్కొంటుంది. కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే దీనిని ఉంచడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయి.మనీ ప్లాంట్ ను ఎల్లప్పుడూ ఆగ్నేయ దిశలో ఉంచడం ఉత్తమం. ఇది విఘ్నేశ్వరుడికి ఇష్టమైన దిక్కుగా పరిగణిస్తారు.. ఈ దిశలో మొక్కను ఉంచడం వల్ల అదృష్టం కలిగి, ఇంటిలో శుభం కలుగుతుందని నమ్ముతారు. మనీ ప్లాంట్ ను ఈశాన్య దిశలో ఉంచితే ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, ఇల్లు ప్రతికూలంగా మారుతుంది. గణేశుడు ఆగ్నేయ దిశలో మంచిని సూచించే దేవుడు కాబట్టి, ఈ దిశలో నాటడం వల్ల పుణ్యఫలం లభించే అవకాశం ఉంది.మనీ ప్లాంట్ తీగలు పెరిగే కొద్దీ నేలను తాకకుండా చూసుకోవాలి. తీగలు ఎదుగుతున్నప్పుడు తాడుతో కట్టి పందిరిలా అల్లుకునేలా చేయాలి. వాస్తు ప్రకారం పెరుగుతున్న తీగలు శుభసూచకం. మనీ ప్లాంట్లు లక్ష్మీదేవి అభివ్యక్తి అని చెబుతారు, అందుకే వాటిని నేలను తాకకుండా చూసుకోవాలి. ఎండిన, పసుపు రంగులోకి మారిన పత్రాలను ఎప్పటికప్పుడు తొలగించకపోతే వాస్తు దోషం పడుతుంది. వాస్తు ప్రకారం, ఎండిన మనీ ప్లాంట్ వినాశనానికి సంకేతం, ఇది ఇంటి ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనిని నివారించడానికి రోజూ నీరు



పోస్తూ, ఎండిన ఆకులను కత్తిరించి తొలగించాలి. మనీ ప్లాంట్ ను ఎల్లవేళలా ఇంటి లోపల ఉంచాలి. దీనికి ఎక్కువ సూర్యకాంతి అవసరం లేదు. ఇంటి బయట మనీ ప్లాంట్ నాటడం వాస్తు ప్రకారం దురదృష్టకరం, ఎందుకంటే ఇది ఎండకు త్వరగా ఎండిపోయి, పెరుగుదలలో క్షీణతకు దారితీస్తుంది. ఇది ఆర్థిక ఇబ్బందులకు కారణం కావచ్చు. వాస్తు ప్రకారం, మనీ ప్లాంట్లను ఇతరులకు బహుమతిగా ఇవ్వకూడదు. అలా ఇస్తే శుక్ర గ్రహానికి కోపం వస్తుందని, శుక్రుడు సంపద, శ్రేయస్సుకు దేవత కాబట్టి, ఈ మొక్కను ఇతరులకు ఇవ్వడం వల్ల బహుమతులను, సంపదను కోల్పోతారని నమ్ముతారు. భారతీయ సంస్కృతిలో వాస్తు శాస్త్రానికి అధిక ప్రాధాన్యత ఉంది. ఆర్థిక పురోగతి ఇంటి తూర్పు, ఈశాన్య దిశలపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశల్లో ఏదైనా వాస్తుదోషం ఉంటే ఆర్థికపరమైన సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వాస్తు నిపుణులు తెలియజేస్తున్నారు.

## ప్రభుత్వ సూచించిన పక్కా డైట్ మెనూ పాటించి

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి:జిల్లా కలెక్టర్

తొర్రూరు టౌన్ ఏప్రిల్ 07 (ప్రజాదర్బార్): ప్రభుత్వ సూచించిన పక్కా డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని... వైద్యాధికారులతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిస్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం కల్పించే పక్కా డైట్ మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన వేడివేడి ఆహార పదార్థాలను అందించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనం, టిఫిన్స్, స్నాక్స్ సిద్ధం చేయాలని, పిల్లలకు, వసతి గృహాలు పాఠశాలలో భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి అట్టి నివేదికలను సమర్పించాలని సంబంధిత వార్డెన్, ప్రిన్సిపల్ను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలను క్రమం తప్పకుండా బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సమయాలలో సందర్శించి వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థ వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన కి సంబంధిత శాఖ ప్రధాన అధికారి లేదా ప్రత్యేక అధికారి వద్దనే ఉండాలని, భోజనం, సౌకర్యం తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణవే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని ఏర్పాట్లను, సౌకర్యాలను కల్పించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల యొక్క హాజరు శాతం పూర్తిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన టెక్నాలజీ ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలని తెలిపారు. పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత ఉండే విధంగా ప్రతి విభాగం టీచర్ ముందుకు సాగాలన్నారు. అనంతరం అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ ను సందర్శించి ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలోని సబ్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే వారికి సేవలు అందించడం కోసం డాక్టర్స్ నిత్యం అందుబాటులో ఉండాలని, వేసవి ప్రభావం నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత, శిశు మరణాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది పోలీస్ సంబంధిత విభాగాలు నిత్యం ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అక్రమ స్కానింగ్ లు, లింగ నిర్ధారణ పరీక్షలు నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రతి



ఒక్కరికి ధైర్యం భరోసా కల్పించాలని తమ పరిధిలో ఉన్నటువంటి సేవలను వేగంగా అందించాలని సూచించారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ వార్డు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లలను ఇతర వ్యాధిగ్రస్తులను గమనిస్తూ ఉండాలని, సూచించారు. కలెక్టర్ వెంట తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిసిఓ జయశ్రీ, ప్రిన్సిపల్ రత్నమాల, హాస్పిటల్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, నందన దేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన పాలకుర్తి శేషగిరి రావు



మేడిపల్లి,ఏప్రిల్07(ప్రజాదర్బార్) : మేడిపల్లి మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకట నర్సింహారెడ్డిని బిజెపి బిల్డర్స్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరి రావు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి శేషగిరి రావు మాట్లాడుతూ మేడిపల్లి మండల ప్రజల భూమి సంబంధిత సమస్యలు,రెవెన్యూ సేవల కోసం కార్యాలయాలను ఆశ్రయించాల్సి వస్తుందని, తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట నర్సింహారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పేదలు, రైతులు ఎదుర్కొనే భూసంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని, రెవెన్యూ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య యాదవ్,బిజెపి నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, చేపడుతోం ది.

రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతా

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్-20 కోట్ల నిధులతో భైంసా నుండి నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ రోడ్ కు శంకుస్థాపన- ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే ల చే ప్రొసీడింగ్స్ లు తీసుకోవడం ఏంటి- ప్రొటాకల్ ఉల్లంఘించిన సర్పంచ్ ల పై చర్యలు తప్పవు ఎమ్మెల్యే




ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్07 (ప్రజా దర్బార్): రాజకీయాలకతీతంగా ముధోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి అన్నారు. మంగళవారం కుబీర్ మండలంలోని మాలేగామ్ గ్రామంలో భైంసా నుండి మిర్జాపూర్, లింగా,కుంబి, నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 20 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత పది సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారిని బాగు చేయడం జరుగుతుందన్నారు. దశలవారీగా గ్రామీణ రోడ్లను మెరుగుపరుస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను నియోజకవర్గ శాసనసభ్యునిగా కలవడం జరిగిందన్నారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రిని మంత్రులను, ప్రధానమంత్రిని కేంద్ర మంత్రులను, కలవడం జరుగుతుందన్నారు. బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయాలని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆలయ అభివృద్ధి కుంటుపడిందని పలుమార్లు శాసనసభలో ప్రస్తావించడంతోపాటు, ముఖ్యమంత్రికి మంత్రులను కలవడం జరిగిందన్నారు. 75 సంవత్సరాల చరిత్రలో తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఎవ్వరు మాట్లాడని విధంగా బాసర ఆలయం గురించి ఎక్కువగా మాట్లాడటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలుమార్లు సమస్యలు విన్నవించడంతో ఒకేసారి ఆలయ నిర్మాణానికి 225 కోట్లు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు నిధులు మంజూరు కావడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అప్పట్లో నిధులు మంజూరు చేయకపోతే మంత్రి కొండా సురేఖ సమక్షంలో భిక్షాటన చేసైనా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి కోసం ప్రోటోకాల్ ప్రకారం అందరినీ విన్నవిస్తున్న దశల వారిగా నిధులు తెచ్చుకుంటున్నామని అన్నారు. అయితే ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే వద్ద కొంతమంది సర్పంచ్ లు ప్రొసీడింగ్ లు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా కొందరు సర్పంచ్ వ్యవహరించాల్సిందిగా సూచించారు. తప్పు చేస్తే నా పని నేను చేయాల్సి వస్తుందని, అభివృద్ధి పనులు చేయడానికి స్వాగతిస్తానని, తన ప్రతిష్టకు భంగం కలిగిస్తానంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన వద్ద భేదాభిప్రాయాలు లేవని రాజకీయాలకతీతంగా అందరి పనులు చేస్తానని సూచించారు. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదం తనపై ఉందని నా హాయంలో ఆలయపున నిర్మాణం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రెండున్నర సంవత్సరాల్లో పార్టీలకు అతీతంగా నాలుగు వేల మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# జిల్లాలో వలస బాల కార్మికులను గుర్తించి వారిని రక్షించి విద్యా ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలి :జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా




(ప్రజాదర్బార్/మహబూబునగర్) జిల్లాలో వలస, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు, ఆరోగ్య, సంక్షేమ, విద్య శాఖలతో సమన్వయం చేసుకొని ఇటుక బట్టీల వద్ద, కోళ్ల ఫారాల వద్ద, హోటల్లు, ఇళ్లల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి, బాలల హక్కులను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్ట విరుద్ధమని, అలాంటి సందర్భాలు కనిపిస్తే వెంటనే గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటుక బట్టీల వద్ద, పౌల్ట్రీ ఫారాలలో పనిచేస్తున్న బాల కార్మికులను రక్షించి వారికి విద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. జి కోళ్ల పారాలలో పనిచేయడానికి వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వారి పిల్లలను గుర్తించి విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటుక బట్టీల వద్ద వైద్య శిబిరాలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారికి సూచించారు. అలాగే వారి మాతృభాష తెలిసిన ఉపాధ్యాయులు నియమించి విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎన్జీవో ప్రతినిధి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికులకు సంబంధించిన వివరాలు లేవని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ తాసిల్దార్లు ఎంపీడీవోలు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చి తమ పరిధిలోని వలస కార్మికులను గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. ఇటుక బట్టి యజమానులు తమ వద్ద పనిచేస్తున్న వలస కార్మికుల వివరాలను తప్పనిసరిగా కార్మిక శాఖలో నమోదు చేయించుకోవాలని, వారికి నివాసం, తాగునీరు, రేషన్, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ధర్మాపూర్, ఏనుగొండ ప్రాంతాల ఇటుక బట్టీల యజమానులు కార్మికులకు తాత్కాలిక నివాసం కల్పిస్తూ, అవసరమైనప్పుడు వైద్య సేవలు అందిస్తున్నామని, వారి పిల్లలను సమీప ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. దీనిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరలో ఆ ప్రాంతాలను సందర్శించి పరిశీలిస్తామని తెలిపారు. వలస కార్మికులకు రేషన్ సౌకర్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ "ఒక దేశం–ఒక రేషన్ కార్డు" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్, పట్టణ తహసిల్దార్ లు, ఇతర మండల స్థాయి అధికారులు దీనిని అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, అదనపు ఎస్పి. ఎన్ బి రత్నం, జెడ్పి సిఈఓ వెంకటరెడ్డి, ఉప కార్మిక కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, డి ఆర్ డి ఓ నరసింహులు, బి డబ్ల్యు ఓ జరీనా బేగం, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, బిసి, ఎస్సీ, ఎస్టి శాఖల అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, ఇటుక బట్టీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు హేయమైన చర్య



కుల్కచర్ల, ఏప్రిల్ 07(ప్రజాదర్బార్ )వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో కళ్లాపూర్, రాపోల్ గ్రామాలలోని రైతుల నుండి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు పేరిట బలవంతంగా భూములను గుంజుకోవడం సమంజసం కాదని దోమ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కే.రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్లేశం అన్నారు.మంగళవారం రైతులను పరామర్శించడానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు రానున్న దృష్ట్యా అక్కడికి వెళ్లకుండా దోమ మండల బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం ప్రభుత్వం పిరికిపంద చర్యగా భావిస్తున్నామన్నారు.ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం వదిలి ప్రజలను,రైతులను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదు.ప్రజలలో తిరుగుబాటు వస్తే ఈ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం కావున రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను,సంక్షేమ పథకాలను అమలు పరచాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, కో అప్షన్ మాజీ సభ్యుడు ఖాజాపాషా,కోసునం శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు మైనొద్దీన్,సాజిద్,సలీమ్,కొండయ పల్లి సర్పంచ్ వెంకటయ్య,రైతులు శ్రీనివాస్,కావాలి ఆశప్ప, ఆశన్న,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణపు పనుల్లో వేగం పెంచండి:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్07(ప్రజాదర్బార్) జిల్లాలో పరిపాలన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ... భవనం నిర్మాణం ద్వారా అన్ని విభాగాలను ఒకే చోట సమీకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని,నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భవనంలో ఆధునిక సౌకర్యాలు, సమావేశ మందిరాలు, కార్యాలయ గదులు ఏర్పాటు చేస్తున్నట్లు,భవనం నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని,అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్, నీటి సరఫరా, పార్కింగ్ వసతులు కల్పించాలని అన్నారు.ఈ భవనం పూర్తయిన తరువాత ప్రజలకు పరిపాలనా సేవలు వేగవంతంగా, సులభంగా అందుతాయని అన్నారు. మొదటి అంతస్తు పనులు పూర్తి అయిన వాటికీ పేంటింగ్ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ గారి తో పాటు జెడ్ పి సి ఇ ఓ సుదీర్, ఉమేష్ కుమార్, డిప్యూటీ ఇ ఇ శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 150 కోట్ల అవినీతి వెనుక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల హస్తం: బిజెపి నాయకుల ఆరోపణలు.






ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 07: మహేశ్వర నియోజకవర్గం, శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ తో సహా పదిమంది అధికారులు సస్పెండ్ కావడం అందరినీ విస్మయానికి గురిచేసిందని ఈరోజు 150 కోట్ల అవినీతి గురించి ప్రజలకు తెలియజేయాలని బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించామని బడంగ్పేట్ బిజెపి క్లస్టర్ ఉన్న అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు. 150 కోట్ల అవినీతిలో బిజెపి పార్టీ కార్పొరేటర్లు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు ఆరోపించడం సబబు కాదని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాల నుండి బడంగ్ పేట నగర పంచాయతీ, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ సర్కిల్లో జరుగుతున్న అవినీతిపై బిజెపి పోరాటం చేసిందని ఇకపై చేస్తుందని అవినీతి చేసిన నాయకులను ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ సర్కిల్లో కాంట్రాక్టర్లకు టెండర్లు వేసి పని చేయకుండానే కోట్ల రూపాయలు అధికారులు సాంక్షన్ చేశారని ఆయన తెలిపారు. బాలాపూర్ లో ప్రభుత్వ పాఠశాలకు పాత బాత్రూంలను రిపేరు కోసం సాంక్షన్ చేసి పైపై మెరుగులు దిద్ది 40 లక్షల రూపాయలు దోచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బడంగ్పేట్ సర్కిల్లో జరిగిన అవినీతి గురించి మొదటగా బిజెపి పార్టీ ప్రతిచోట కంప్లైంట్ ఇవ్వడం వలన ఈ అవినీతి బాగోతం బయటపడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్సిఇఆర్టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధా రాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్సిఇఆర్టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపరిచేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని వదలిపెట్టం.

# కష్టపడి చదవాలి ..ఉన్నత శిఖరాలు అందుకోవాలి

**- హన్వాడ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త -**
**మంగళవారం హన్వాడ మండలం వేపూరు మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్**





(ప్రజాదర్బార్/హన్వాడ/ మహబూబ్నగర్) గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం హన్వాడ మండలం మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, వేపూరు మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి మంచి భవిష్యత్తు, ఉన్నతమైన గుత్తి సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. మొట్టమొదట ధన్వాడ మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ముత్తానికి చేశారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థుల తో మాట్లాడుతూ ఇప్పటినుంచే క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాలల్లోని వంటగది ని తనిఖీ చేసి కలెక్టర్ భోజనం నాణ్యతను పరిశీలించారు. వంటగది శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని, భోజనం మెనూ ప్రకారం పెట్టాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లను, డార్మిటరీని, తరగతి గదులను పరిశీలించారు. ముఖ్యంగా వేసవి కాలంలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం తన్వాడ మండలంలోని పల్లె మౌని కాలనీ సమీపంలో ఉన్న హృదయపూర్వక బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు మాట్లాడుతూ, ఈరోజు రాసిన పదవ తరగతి బయాలజీ పరీక్ష పేపర్ ఎలా వచ్చింది, పరీక్షలు ఎలా రాశారు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ముఖ్యమైన తొలి మైలురాయి అని, అందుకు విద్యార్థినులు కష్టపడి చదవాలని అన్నారు. పరీక్షలను భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్ స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆరోగ్యానికి ఆకుకూరలు, గుడ్లు, వంటి పోషక ఆహారం తీసుకోవాలని, అవి ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు అందిస్తాయని తెలిపారు. పాఠశాలలోని డార్మిటరీని పరిశీలించి వేసవిలో ఇబ్బంది లేకుండా ఫ్యాన్లు అవసరమైతే అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని, సామాన్లు భద్రపరిచే గదిని పరిశీలించి బియ్యం, గ్రుడ్లు నిల్వలను కూడా తనిఖీ చేశారు. భోజనం నాణ్యత పరిశీలించి అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.

# ఓటర్ జాబితాలను పగడ్బందిగా నిర్వహించండి..
# జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



దేవరకద్ర ఏప్రిల్ 7 ప్రజా దర్బార్ :ఓటర్ జాబితాలను రాజకీయ నాయకులు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మధుసూదన్ నాయక్, కోరారు. మంగళారము మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ పై రాజకీయ నాయకులకు సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలపై నిర్లక్ష్యం చేయరాదని ఆయన తెలిపారు. అలాగే ఓటర్ జాబితాలో డబుల్ పేర్లు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని ఆయన కోరారు. అలాగే ఏ గ్రామంలో ఉన్న వ్యక్తి ఆ గ్రామంలోనే ఓటు వేయడానికి అర్హత ఉంటుందని అధికారులు తెలిపారు. వేరే గ్రామానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దీపిక, సి సి కుంట తహసిల్దార్ ఎల్లయ్య, కౌకుంట్ల, సీసీ గుంట అడ్డాకుల భూత్పూర్ మూసాపేట్ మదనాపూర్ తాసిల్దారు ఆర్ ఐ లు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీడీయూ-జీకేవై శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 7: మహబూబ్ నగర్ నగరంలోని టీచర్స్ కాలనీలో గల దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన శిక్షణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో యువతకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. శిక్షణా విధానం, అందిస్తున్న కోర్సులు, ఉపాధి అవకాశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా నాణ్యమైన శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని సూచించారు .గ్రామీణ యువత స్వయం ఉపాధి సాధించేందుకు, స్థిరమైన ఉద్యోగాలు పొందేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకొని, ప్రభుత్వ పథకాల ద్వారా జీవితాల్లో మార్పు తీసుకురావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు రఘు దాసరి, సతీష్ కుమార్, శిక్షణ కేంద్రం నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 7:మహబూబ్ నగర్ నగరంలోని మెప్మా కార్యాలయంలో మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ, నేటి ఆధునిక కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ అత్యవసరమని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు పొందాలంటే సాంకేతిక విద్యపై దృష్టి పెట్టాలని, ఉచిత శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. శిక్షణ కేంద్రంలో అందిస్తున్న కోర్సులు, శిక్షణ విధానం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు రఘు దాసరి, సతీష్ కుమార్, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పునరాభివృద్ధి చేసిన తుని రైల్వే స్టేషన్ కు
# మీడియా టూర్ నిర్వహించిన విజయవాడ డివిజన్



## దక్షిణ మధ్య రైల్వే మంగళవారం తుని రైల్వే స్టేషన్ మీడియా టూర్ నిర్వహణ



(ప్రజాదర్బార్/విజయవాడ) దక్షిణ మధ్య రైల్వే జోన్ విజయవాడ డివిజన్ పరిధిలోని తుని రైల్వే స్టేషన్ కు మీడియా టూర్ నిర్వహించారు. ఇటీవల పునరాభివృద్ధి గావించబడిన తుని రైల్వే స్టేషన్ కు విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సునాకియా మీడియా టూర్ కు నేతృత్వం వహించారు. ఏప్రిల్ 7, 2026 నాడు మీడియాను తుని రైల్వే స్టేషన్ సందర్శనానికి తీసుకువెళ్లారు. తుని రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 19.13 కోట్ల రూపాయల తో పునరాభివృద్ధి చేయబడింది. తుని రైల్వే స్టేషన్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత ఆధునికంగా పునరాభివృద్ధి చేశారు. పాత రైల్వే స్టేషన్ తో పోలిస్తే పునరాభివృద్ధి గావించబడిన రైల్వే స్టేషన్ అత్యంత అందంగానే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సౌకర్యాలతో నిర్మించబడింది. ప్రయాణికులకు అత్యంత అధునాతనమైన, విలాసవంతమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. భారత ప్రభుత్వం రైల్వే లైన్ల పటిష్టత, కొత్త లైన్ల నిర్మాణం, విద్యుదీకరణ తోపాటు ప్రయాణికులకు సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం కలగడానికి వందే భారత్, అమృత్ భారత్ లాంటి అధునాతన టెక్నాలజీతో రైల్వే కోచ్ లను నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. అలాగే దేశం నలుమూలల ఉన్న రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టింది. విశాలమైన స్టేషన్ ప్రాంగణం, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన టాయిలెట్లు, సౌకర్యవంతమైన విశ్రాంతి గదులు, ప్రయాణికుల సౌకర్యం ఎస్కలేటర్లు, వైఫై సౌకర్యం, చక్కటి మంచినీటి వ్యవస్థ, మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన తుని రైల్వే స్టేషన్ ను సందర్శించిన మీడియా ఒకింతకు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇంతటి అధునాతన సౌకర్యాలు కల్పించిన రైల్వే శాఖకు ప్రజలు మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు. ప్లాట్ ఫామ్ లు, సర్కులేషన్ ఏరియా, అభివృద్ధి పరిచిన షెల్టర్లు, స్టేషన్ వెలుపల విశాలమైన పార్కింగ్ స్థలం, 2 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సీసీటీవీ కెమెరాలు, లిఫ్టులు ఇలా ప్రయాణికులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టారు. 80 కె డబ్ల్యూ పి సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రతిష్టాపనకు చర్యలు చేపట్టారు. సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (నార్త్) చుండూరి గౌతమ్ మాట్లాడుతూ.. తుని రైల్వే స్టేషన్ కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందు తుందని తెలిపారు. అన్ని రకాల అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ రైల్వే స్టేషన్ ను తీర్చిదిద్దుతున్నారని ఆయన తెలిపారు. ప్రయాణికులకు అన్ని విషయాలలో భద్రతతో కూడిన సుఖవంతమైన ప్రయాణం అందిం చడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంట్ హౌస్ కీపింగ్ మేనేజ్మెంట్ అధికారి ఎం వంశీ కాంత్, సాయ కమర్షి యల్ మేనేజర్ ఐ ఎస్ ఆర్ మూర్తి, ప్రజా సంబంధాల అధికారి మంరుక్కర్ లు రైల్వే స్టేషన్ గురించి మీడి యాకు వివరించారు. తుని రైల్వే స్టేషన్ ఎన్.ఎస్.జి 3 కేటగిరికి చెందిన స్టేషన్. ఈ స్టేషనుగుండా ప్రతిరోజు 42 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దాదాపుగా పదివేల మంది ప్రయాణికులు ప్రతిరోజు ఇక్కడి నుండి రాకపోకలు సాగిస్తారు. రైల్వే ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో తుని రైల్వే స్టేషన్ ఒక ఆణిముత్యం అని చెప్పవచ్చు.



## - ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

సుల్తానాబాద్, ఏప్రిల్ -07 (ప్రజా ధర్బార్) : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సూచించారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని దుర్గం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిమ హాస్పిటల్‌కు చెందిన వైద్య బృందం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, కక్షిదారులు సహా సుమారు 150 మందికి రక్తపోటు, షుగర్, ఇసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. జడ్జి గణేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆకుకూరలు, విటమిన్లు సమృద్ధిగా లభించే ఆహారం తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల ద్వారా ఉత్పన్నమయ్యే కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. వయస్సు పెరిగే కొద్దీ మితాహారం పాటించడం



మంచిదని, నిత్యవ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొద్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, ప్రతిమ సీఈవో సి. రాంచందర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ఎన్. ప్రసాద్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ కౌశిక్, ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతా రెడ్డి తదితరులు, న్యాయవాదులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్డుకు గడ్డుకాలం

చిత్తూరు : గల్ఫ్ దేశాల్లో యుద్ధ ప్రభావం కోడిగుడ్ల ధరలపై పడింది. ఏడాది ప్రారంభంలో ఒక గుడ్డు ధర ఎనిమిది రూపాయలు ఉంటే ప్రస్తుతం సగానికి సగం పడిపోయింది. యుద్ధ ప్రభావంతో ఎగుమతులు ఆగిపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పౌల్ట్రీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కోడిగుడ్ల ధర మరింత పతనమవుతుందని చెబుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో కోడిగుడ్ల ఎగుమతుల్లో తమిళనాడు రాష్ట్రం నమక్కల్ మొదటి స్థానం, చిత్తూరు జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు, బంగారుపాళ్యం, తవణంపల్లి, పలమనేరు, పూతలపట్టు, పుత్తూరు ప్రాంతాల్లో పౌల్ట్రీలు పెద్దమొత్తంలో ఉన్నాయి. 12 నుంచి 15 భారీ పౌల్ట్రీలు ఉన్నాయి.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా

# సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలి : కలెక్టర్

## యాసంగి 2025 26 దాన్యం కొను గోళ్ళపై శిక్షణ కార్యక్రమం





(ప్రజాదర్బార్/మహబూబునగర్)రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుశుబుగుప్త ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన యాసంగి 2025 – వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిపిఎం లు, ఏపీ ఎం లు, సీసీలు, సహకార శాఖ సహాయ రిజిస్టర్ లకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, ట్యాబ్ ఆపరేటర్, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, ధాన్యం కొనుగోలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే వరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తయిన, అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఓ, సహకార శాఖ అధికారులకు సూచించారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 173 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మూడవ వారంలో ధాన్యం వస్తుందని అధికారులు వివరించగా, లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్ లో వివరాలు నమోదు కోసం ట్యాబులు సమకూర్చుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం, టెంటు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్కు 2389 రూపాయలు, సాధారణ రకం 200369 రూపాయలు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులకు నష్టపరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే మూడు రోజులలో ఖాతాలలో చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతుకు నిర్ణీత నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన కలిగించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ఆన్ లైన్ ప్రోక్యుర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం సాఫ్ట్వేర్ లో రైతుల నమోదు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించి సీనియారిటీ ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత, హేమ శాతం సక్రమంగా కచ్చితంగా పరీక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్, జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ



(ప్రజాదర్బార్/మహబూబునగర్)ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం (07.04.2026) నాడు జిల్లా కేంద్రంలో ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం (కుమ్మరి వాడి) నుండి ప్రారంభమై ఆకుల చౌరస్తా, గ్రంథాలయ చౌరస్తా, మీదుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 50 ఆరవ డివిజన్ కార్పొరేటర్ పరిహాద్ బేగం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తో కలిసి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం పాత డీఎంహెచ్ఓ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ "ఆరోగ్యం అంటే శారీరకంగా, మానసికంగా అలాగే సామాజికంగా సంతృప్తిగా జీవించే స్థితి" అని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమబద్ధమైన శారీరక వ్యాయామం, శ్రమ కలిగి ఉండాలని డాక్టర్ కృష్ణ తెలిపారు. ఆశా కార్యకర్తలు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ముందుగా వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అందరం కలిసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఆరోగ్య సేవా కార్యక్రమాల అమలులో ఉత్తమ సేవలు అందించిన వైద్యాధికారులకు, ఇతర ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి శశికాంత్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శివకాంత్, డాక్టర్ పులి విద్య, జిల్లా మీడియా అధికారి జి మంజుల, హెల్త్ ఎడ్యుకేటర్ లు హనుమంతు, నాగరాజు శెట్టి, నాగరాజు, ఎం పి హెచ్ ఓ సుభాష్ చంద్ర, పట్టణ కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 7: మహబూబ్ నగర్ నగరంలోని మార్కెట్ ప్రాంతంలో 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి అనురాధ చిన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ఉండేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరమని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాలకు రోజూ భారీగా వచ్చే వ్యాపారులు, కూలీలు, వినియోగదా రులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కార్పొరేటర్ అనురాధ చిన్నను ప్రశంసించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే, పనుల పురోగతిపై గుత్తేదారుతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో నీరు మార్కెట్లోకి చేరకుండా డ్రైనేజ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వ్యాపారస్తుల కోసం మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. పనుల్లో నాణ్యతను కాపాడుతూ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పండ్ల వ్యాపారులను ప్రోత్సహిస్తూ స్వయంగా పండ్లు కొనుగోలు చేశారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, స్థానిక నాయకులు వర్థ రవి, రఘు దాసరి, గోపి నాయక్, మార్కెట్ వ్యాపారులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.